www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 14 ఫిబ్రవరి 2023
5
ఏలూరు

ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - ఏలూరు

ఎపిఎస్ ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకాతిరుమలరావును కమిషనర్ కార్యాలయంలో కలిసి ఉద్యోగులు, కార్మికులు వినతిని అందించారు. 2017 పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని, 2022 పిఆర్‌సిని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేసిన విధంగా 2022 జనవరి నుండి ఎరియర్స్ చెల్లించాలని, ఆర్‌టిసి ఉద్యోగులు ఆర్‌టిసిలో విలీనం కాకముందు చెల్లించాల్సిన వివిధ రకాల ఎరియర్స్ చెల్లించాలని, చిన్నచిన్న కారణాలతో సస్పెండ్ చేసిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. దీనిపై ద్వారకాతిరుమలరావు స్పందిస్తూ 2017 పిఆర్‌సి బకాయిలు చెల్లిస్తామని, 2022 పిఆర్‌సి జనవరి నుండి వర్తింపజేస్తామని, ఎపిజిఎల్ఐ, ఎస్ఆర్‌బిసి ఖాతాల్లో నిల్వఉన్న సొమ్ములు ఉద్యోగులకు చెల్లిస్తామని తెలిపారు.

వేతన వెతలు..!

జీతాలందక పంచాయతీ కార్మికులు గగ్గోలు
పెండింగులో ఏడు నుంచి 14 నెలలు బకాయిలు
ఇల్లు గడవక కార్మికుల అవస్థలు వర్ణనాతీతం
పెదవేగి మండలంలో పరిస్థితి మరీ దారుణం
15వ ఆర్థిక సంఘం నిధులను లాగేసుకోవడమే కారణం
వేతనాలు చెల్లించాలని అధికారులకు వినతులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

పంచాయతీ కార్మికుల వేతన కష్టాల గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతోంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అనేక పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులకు ఏడు నుంచి 14 నెలలుగా జీతాలు అందని పరిస్థితి నెలకొంది. ఇచ్చే అరకొర జీతం సైతం నెలలు తరబడి పెండింగులో పెట్టడంతో కార్మికుల అవస్థలు వర్ణనాతీతం. జీతాలందక ఆర్థిక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 800కుపైగా పంచాయతీలు ఉన్నాయి. ప్రతి పంచాయతీలోనూ పారిశుధ్యం, చెత్త సేకరణ, వీధిలైట్లు వేసేవారు, తాగునీరు వదిలే సిబ్బంది వంటి పనుల్లో కార్మికులు పని చేస్తుంటారు. మేజర్ పంచాయతీలో ఎక్కువ మంది ఉండగా మైనర్ పంచాయతీలో తక్కువగా ఉంటారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న పంచాయతీల్లో రెండు వేల మందికిపైగా కార్మికులు పని చేస్తున్నట్లు తెలుస్తోంది. పంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలు ఇవ్వని పరిస్థితి ఏర్పడింది. 15వ ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం విద్యుత్ బిల్లుల బకాయిల పేరుతో లాగేసుకుంది. దీంతో పంచాయతీలన్నీ ఆర్థిక కష్టాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అభివృద్ధి పనుల సంగతి పక్కన పెడితే కనీసం కార్మికుల వేతనాలు సైతం ప్రతినెలా ఇవ్వలేని పరిస్థితికి పంచాయతీలు చేరాయి. గ్రామ పంచాయతీలో పని చేసే కార్మికులందరికీ పంచాయతీ నిధుల నుంచే జీతాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఆర్థిక సంఘం నిధులు లేకపోవడంతో కార్మికులకు జీతాలు ఇవ్వకుండా పెండింగ్ పెడుతున్న పరిస్థితి ఏర్పడింది. ఏలూరు జిల్లా పెదవేగి మండలంలో అయితే పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఈ మండలంలో 28 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. దాదాపు వంద మంది వరకూ సిబ్బంది మండలంలోని పంచాయతీల్లో పని చేస్తున్నారు. కార్మికులకెవరికీ జిఒ ప్రకారం జీతాలు అందడం లేదు. అంతేకాకుండా సెలవులు అనేవి లేకుండా నెలలో 30 రోజులు పని చేయిస్తున్నారు. జీతాలు సకాలంలో ఇస్తున్నారా అంటే అదీ లేదు. దీంతో పంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెదవేగి మండలంలోని కూచింపూడి పంచాయతీలో 24 నెలలుగా కార్మికులకు జీతాలు అందలేదు. జగన్నాధపురం పంచాయతీలో 16 నెలలుగా, జానంపేట, పెదవేగి పంచాయతీల్లో తొమ్మిది నెలలు, రాట్నాలకుంట, బి.శింగవరం పంచాయతీల్లో ఎనిమిది నెలలుగా జీతాలు ఇవ్వని పరిస్థితి నెలకొంది. ఇక్కడే కాకుండా జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, కామవరపుకోట, పశ్చిమగోదావరి జిల్లాలోని పెనుగొండ తదితర మండలాల్లోనూ పెద్దఎత్తున పంచాయతీ కార్మికులకు వేతన బకాయిలు ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లావ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉండటంతో తమకు జీతాలు అందించి ఆకలి బాధలు తీర్చాలంటూ కార్మికులు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు. కార్మికులు, సంఘం నాయకులు సోమవారం ఏలూరు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఇక నుంచి ప్రతినెలా ఒకటి, రెండు తేదీల్లోనే జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు. నెలలు తరబడి జీతాలు లేకపోవడంతో ఇంటిని ఎలా నెట్టుకురావాలో తెలీక కార్మికులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు జీతాలు వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

టిడ్కో ఇళ్లను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

టిడ్కో ఇళ్లు పాడైపోతున్నా పట్టదా

రాజకీయ పక్షపాతంతో ఆలస్యం చేయడం దారుణం
అప్పుల ఊబిలో లబ్ధిదారులు
గృహాలను పరిశీలించిన సిపిఎం బృందం

ప్రజాశక్తి - ఏలూరు

టిడ్కో ఇళ్లు పాడైపోతున్నాయని, లబ్ధిదారులకు వెంటనే అప్పగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఏలూరు రూరల్ మండలం పోణంగిలోని టిడ్కో ఇళ్లను సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ జిల్లాలో ఏలూరులో ఆరు వేల ఇళ్లు, నూజివీడులో 3,600, జంగారెడ్డిగూడెంలో 1200 మొత్తం దాదాపు 11 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. కానీ వాటిని లబ్ధిదారులకు ఇవ్వకపోవడం వల్ల ఆ ఇళ్లు శిథిలావస్థకు చేరుకుంటున్నాయన్నారు. వైసిపి ప్రభుత్వం కేవలం రాజకీయ పక్షపాతంతో నిర్మాణాలు పూర్తయిన ఇళ్లు కూడా ఇవ్వడంలేదని విమర్శించారు. ఇక్కడి టిడ్కో ఇళ్లను పరిశీలిస్తుంటే చాలా ఆవేదన కలుగుతుందన్నారు. ఐరన్ మెస్‌లు, కిటికీలు తుప్పు పట్టిపోతున్నాయని, ఇంటిలో గుమ్మాలు, కిటికీలు పాడై పోతున్నాయన్నారు. ఆ ప్రాంతమంతా ముళ్లతుప్పలు, చెట్లతో నిండిపోయిందన్నారు. ఒక్క ఏలూరులోనే ఆరు వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, వీటికి దాదాపు రూ.వంద కోట్ల వరకూ ఖర్చయి ఉంటుందన్నారు. ఇంత ప్రజాధనం వృథా అవుతుందన్నారు. లబ్ధిదారులు వడ్డీలకు అప్పులు చేసి, రూ.1.50 లక్షలు కట్టారన్నారు. వీరంతా అప్పుడు చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేకపోతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు స్వాధీనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి పళ్లెం కిషోర్, నగర కమిటీ నాయకులు వైఎస్.కనకారావు, పార్టీ నాయకులు ఎస్.సత్యనారాయణ, జె.గోపి, లెనిన్, ఇస్సాక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి లతాకుమారి

మహిళా పోలీసులు చిత్తశుద్ధితో పనిచేయాలి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంరక్షకుల పాత్రచాలా కీలకమని, ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో పని చేయాలని, పోలవరం డిఎస్‌పి లతాకుమారి సిబ్బందికి సూచించారు. సోమవారం జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలవరం సబ్‌డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలతో కలిసి మహిళా పోలీసులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్థాయిలో మహిళా సంరక్షకులు చిత్తశుద్ధితో పనిచేయాలని తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో జరిగే వివిధ కేసులకు సంబంధించి ఏమైనా సమాచారం ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరికీ క్రైమ్ సమాచారం పట్ల అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి సిఐ బి.వెంకటేశ్వరావు, పోలవరం సిఐ విజయబాబు, కుక్కునూ సిఐ సత్యనారాయణ, సబ్ డివిజన్ ఎస్ఐలు చంద్రశేఖర్, జయబాబు, సతీష్, విష్ణు, శ్రీనివాస్ పాల్గొన్నారు.


వినతిని అందిస్తున్న రైతులు

ఉప్పునీటి కాలుష్యాన్ని అడ్డుకోవాలని వినతి

ప్రజాశక్తి - గణపవరం

మండలంలో ఆక్వా ఉప్పునీటి కాలుష్యం నుండి వరిసాగు భూములకు రక్షణ కల్పించాలని రైతుసేవా సమితి రాష్ట్ర నాయకులు ఆర్‌విఎస్.రాజు అన్నారు. సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన స్పందనలో వినతిపత్రం తహశీల్దార్ కృష్ణస్వామికి అందించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఎ.గోపవరం, అర్ధవరం. కొత్తపల్లి. సరిపల్లి, గణపవరం గ్రామాల్లో ఆక్వా భూస్వాములు పంట కాలవలను ఉప్పునీటితో కాలుష్యం చేయడం వల్ల వరి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆక్వా రైతులకు అనుమతులను రద్దుచేసి కాలువలు కాలుష్యం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వంతులువారీగా వచ్చే సాగు నీరు, ఆక్వా చెరువులకు కాకుండా వరి భూములకు అందించాలని కోరారు. పంటకాలువలోని నీటిని దొంగతనంగా మోటార్లతో తోడుకోవడాన్ని అధికారులు అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతునాయకులు. పాతపాటి సీతారామరాజు, ఎం.వెంకటేశ్వరరావు, మద్దాల ఆదిగోపాలం, బండారు శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

మల్టీడ్రగ్ థెరపీతో కుష్టు నివారణ

ప్రజాశక్తి - గణపవరం

కుష్టు నివారణకు మల్టీ డ్రగ్ థెరపీ ఒక్కటే మార్గమని లెప్రసి నోడల్ పర్సన్ నామాల రాజు అన్నారు. సోమవారం కాశిపాడు, ఆరోగ్య ఉపకేంద్రంవద్ద కుష్టు నివారణ పక్షోత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శరీరంపై రాగి రంగు మచ్చల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధిని ముందుగా గుర్తిస్తే నివారణ పెద్దకష్టం కాదన్నారు. పెనుమత్స సుబ్బరాజు(భీమవరం) ద్వారా వ్యాధిగ్రస్తులకు నూతన వస్త్రాలు, పండ్లు రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జంపన పద్మావతి, గ్రామ ఉపసర్పంచి జి.బాలరాజు పిఎంపి అసోసియేషన్ జిల్లా నాయకులు ఎఆర్‌కె పరమేశ్వరరావు, వేగేశ్న అప్పలరాజు, సూరపరాజు, సొసైటీ కార్యదర్శి ఐ.రామకృష్ణంరాజు, పంచాయతీ కార్యదర్శి ఆర్.డి.రామారావు. హైస్కూలు హెచ్‌ఎం ఎం.బి.కాంతిశ్రీ, టివిఎస్.రంగనాయకులు.మంజుల. ఎఎన్.ఎం.శివకుమారి పాల్గొన్నారు.

ఛార్టెడ్ అక్కౌంటెంట్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లా పౌరసరఫరాల మేనేజర్ కార్యాలయంలో రెండు అక్కౌంటెంట్ గ్రేడ్-3 పోస్టులకు ఛార్టెడ్ అక్కౌంటెంట్/కాస్ట్ మేనేజ్‌మెంట్ అక్కౌంటెంట్ (సెమీ క్వాలిఫైడ్) అర్హత కలిగిన అభ్యర్థులు eluru.ap.gov.in/notice_category/recruitment లింక్ ద్వారా వివరాలు తెలుసుకుని దరఖాస్తు చేసుకోవాలని జెసి పి.అరుణ్‌బాబు తెలిపారు. నోటిఫికేషన్‌లో తెలిపిన నిబంధనలు మేరకు ఏలూరు జిల్లా పౌరసరఫరాల మేనేజర్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సోమవారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.

స్పందన అర్జీల ఆడిట్‌కు కమిటీలు : కలెక్టర్


వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

స్పందన అర్జీలపై ఆడిట్ నిర్వహణకు మండలస్థాయిలో ఆడిట్ కమిటీని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జెసి పి.అరుణ్‌బాబు, జెడ్ఇ సిఇఒ రవికుమార్, డిఆర్‌డిఎ పీడీ విజయరాజు, వ్యవసాయశాఖ జెడి రామకృష్ణ, ఇన్‌ఛార్జి డిఆర్ఒ, ఆర్‌డిఒ కె.పెంచల కిషోర్‌తో కలిసి స్పందన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ జిల్లా అధికారులనుద్దేశించి మాట్లాడుతూ స్పందన అర్జీలకు జిల్లాస్థాయిలో ఆడిట్ జరుగుతుందని, అదేవిధంగా మండల స్థాయిలోనూ స్పందన అర్జీల ఆడిట్‌కు మండల అధికారులతో కమిటీని ఏర్పాటు చేసి వారానికి ఒకసారి అర్జీలపై సమీక్ష చేసి నాణ్యమైన సమాచారాన్ని అర్జీదారులకు అందజేయాలని, అలాగే అర్జీదారునితో నేరుగా అధికారులు మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలని, దీనివల్ల రీ ఓపెనింగ్ అర్జీలు తగ్గుతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో స్థానిక సంస్థల కోటాలో శాసన మండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ప్రభుత్వ అధికారులు ఎన్నికల కమిషన్ నియమావళిని అనుసరించి విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సోమవారంక నిర్వహించిన స్పందన కార్యక్రమం ద్వారా 207 అర్జీలు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పన్ను కట్టకుంటే జప్తే

ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు సీలు వేస్తున్న అధికారులు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మున్సిపాలిటీ పరిధిలో పన్నుల చెల్లింపులో మొండిబకాయిలపై మున్సిపల్ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. సోమవారం పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ భవనానికి మున్సిపల్ అధికారులు సీల్ వేశారు. గతంలో గాయత్రి ఇంజనీరింగ్ కాలేజీ పేరు మీద మున్సిపాలిటీకి అస్తి పన్ను బకాయి ఉంది. ప్రస్తుతం అదే భవనానికి ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌గా పేరు మార్చి నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మొండిబకాయిల వసూలుపై దృష్టిసారించిన మున్సిపల్ అధికారులు జంగారెడ్డిగూడెం పురపాలక కార్యాలయనికి రూ.12,01357 పన్ను బకాయి ఉన్న కారణంగా ప్రస్తుతం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కి సీల్ వేశారు. అలాగే పట్టణంలో మండవల్లి విజయ సారథి పేరుతో ఉన్న బకాయి నిమిత్తం శ్రీచైతన్య పాఠశాల భవనానికి సీల్ వేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపాలిటీకి చెల్లించాల్సిన పాత బకాయిలు వెంటనే క్లియర్ చేసుకోవాలని సూచించారు లేకుంటే ఆస్తులు జప్తు చేయడానికి కూడా వెనుకాడబోమన్నారు.

వైసిపి గూటికి జయమంగళ

ప్రజాశక్తి - కైకలూరు



2014 నుంచి టిడిపిలో అన్యాయం జరుగుతుందని ఈ నేపథ్యంలో తాను పార్టీ వీడుతున్నట్లు కైకలూరు మాజీ ఎంఎల్ఎ, టిడిపి నేత జయమంగళ వెంకటరమణ తెలిపారు. తనకు ఎంఎల్‌సి పదవి ఇస్తామని సిఎం ఎజగన్ హామీ ఇచ్చారని, ఈ మేరకు ఆ పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. సోమవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ సిఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లోని క్రిందిస్థాయి వరకూ చేరుతున్నాయన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు ఆయన ఇస్తున్న ప్రాధాన్యత, నవరత్నాల అమలు తనను ఆకర్షించాయన్నారు. 2014 నుంచి టిడిపిలో తనకు అన్యాయం జరుగుతుందన్నారు. చంద్రబాబు పాదయాత్రలో ఎమ్మెల్సీ ఇస్తానని హామీ ఇచ్చి విస్మరించారని చెప్పారు. ఆ తర్వాత నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇవ్వకుండా ఫోర్‌మెన్ కమిటీ వేసి తనను అవమానాలకు గురి చేశారన్నారు. 2019లో గెలిచే అవకాశం నూటికి నూరు శాతం తనకు ఉంటే చివరి క్షణాల్లో బిజెపితో పొత్తు అని అప్పటికప్పుడు బిజెపి అభ్యర్థిగా కామినేని శ్రీనివాసరావును రంగంలోకి దించి గెలుపునకు కృషి చేయాలని తనకు సూచించారన్నారు. కామినేనిని గెలిపించిన తర్వాత కూడా ఐదేళ్లలో తనను పట్టించుకోలేదన్నారు. 2019 ఎన్నికల్లో వైసిపి గాలి వీస్తుందని, ఓడిపోతానని తెలిసి కామినేని తప్పుకుని తనకు సీటు ఇచ్చారన్నారు. అయితే తాను గెలవడానికి ఏరకంగానూ టిడిపి సహకరించలేదని, దీంతో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమికి కూడా స్వపక్షంలో ఉన్న వారే కారణయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి నుంచి పార్టీని కాపాడుకుంటూ పనిచేస్తుంటే మళ్లీ ఇప్పుడు కామినేని వస్తారని, పిన్నమనేని వెంకటేశ్వరరావు వస్తారని ఆ సామాజిక తరగతే కైకలూరులో పోటీ చేయాలని విస్తృత ప్రచారం జరుగుతుందన్నారు. దీంతో తాను మనస్థాపానికి గురై వైసిపిలో చేరినట్లు ప్రకటించారు. జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు కొల్లేరు ప్రాంతానికి ఎమ్మెల్సీ ఇస్తానని ఇచ్చిన హామీని అమలు చేస్తున్నారన్నారు. ఇంకా కొల్లేరు ఆపరేషన్‌లో అదనంగా ధ్వంసం చేసిన 7,500 ఎకరాల భూమిని పేదలకు పంచాలని, కైకలూరు ప్రాంతాన్ని ఆక్వా జోన్ పరిధిలోకి చేర్చాలని, రైతులు ఈ సీజన్లో పండించిన 80 లక్షల టన్నుల ధాన్యం ఆఖరి గింజవరకూ ప్రభుత్వమే కొనాలని సిఎం కోరినట్లు ఆయన చెప్పారు. జగన్ ఫోన్ చేసి పార్టీలోకి ఆహ్వానించారని, అంతేకాక నలుగురు గన్‌మెన్‌లను కూడా కేటాయించారని తెలిపారు.

ఇ-క్రాప్ నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - ముసునూరు

రైతులు తమ పంటను తప్పనిసరిగా ఇ-క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ వ్యవసాయాధికారి ఎ.శారద అన్నారు. శనివారం మండలంలోని ముసునూరు, అక్కిరెడ్డిగూడెం, సూరేపల్లి గ్రామాల్లో వేసిన మొక్కజొన్న పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట నమోదు చేసుకున్న రైతులకు పంటల బీమా, సున్నా వడ్డీ రాయితీ, వైస్సార్ రైతు భరోసా, ధాన్యం కొనుగోలు వంటివి వర్తిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి పి.ప్రసన్న, విఆర్ఒ విజయకుమారి, రైతులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్ల ధర్నా

ఆందోళన చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఏలూరు

ఇపిఎఫ్ పెన్షన్‌దారులకు కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలు ఇవ్వాలని కోరుతూ స్థానిక చిట్టవలసపాకలోని పిఎఫ్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం రీజనల్ పిఎఫ్ ఆఫీస్ పిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్‌కు ఎపిఆపిఎ జిల్లా అధ్యక్షులు విజిఎంవిఆర్.కృష్ణారావు, సి ఐటియు నగర అధ్యక్షులు బి.జగన్నాధరావు, సిఐటియు నగరకార్యదర్శి సాయిబాబా, కోటేశ్వరరావు, జారజాపు ఉమ, మాణిక్యం, వరద వెంకటరావు, పల్లెల సత్యనారాయణ వినతిని అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కృష్ణారావు మాట్లాడుతూ రోజురోజుకూ పెరుగుతున్న ధరలతో, జీవన పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. బిజెపి ప్రభుత్వం 2014 ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కనీస పెన్షన్ డిఎ పెంచాలన్నారు. 2014 ముందు వారి తరపున ఇప్పటికే చాలా సంఘాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయన్నారు. ఆ తరువాత రిటైరైన, లేక సర్వీస్‌లో ఉన్నవారికి కూడా అనుకూలంగా చర్యలు తీసుకోకుండా మళ్లీ కోర్టుల వెంటతిప్పే విధంగా ఇపిఎఫ్ఒ చర్యలున్నాయన్నారు. కేంద్ర ట్రేడ్ యూనియన్లు ఆలిండియా సమ్మె డిమాండ్లలో కనీస పెన్షన్ రూ.పది వేలు చేయాలనే డిమాండ్ పెట్టినా, పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో న్యాయ పోరాటం చేస్తూనే కేంద్రప్రభుత్వం, ఇపిఎఫ్ఒ పెన్షనర్ల వ్యతిరేక వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా తెలియజేస్తున్నామన్నారు. కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలు, డిఎ పెన్షన్‌కు అనుసంధానం చేయాలని కోరారు. భార్య, భర్తలకు మెడికల్ సదుపాయం కల్పించాలన్నారు. 2014లో సుప్రీంకోర్టు తీర్పు తర్వాత వారితో పాటు, అందరికీ హయ్యర్ పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మెప్మా ఆర్‌పిలకు కనీస వేతనం అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మెప్మా ఆర్‌పిలకు గ్రేడింగ్ పద్ధతిని తొలగించి కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎస్‌కె.సుభాషిణి డిమాండ్ చేశారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన మెప్మా ఆర్‌పిల యూనియన్ నూతన కార్యవర్గానికి సోమవారం అభినందనలు తెలిపారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో, మెప్మా ఆర్‌పిల సమావేశం జి.మోహినికుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాషిని మాట్లాడుతూ స్థానిక సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆర్‌పిలు తమ సేవలను నిరంతరం సంఘాలకు అందిస్తూ, మహిళలను చైతన్యవంతం చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు మహిళలకు అందించాలని ఆమె కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా షేక్ సుభాషిణి, అధ్యక్షులుగా విప్పర్తి నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా కె.దుర్గ, మొత్తం ఏడుగురితో కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో వి.సుహాసిని, మధురవాణి, విజయ, దేవి, ధర్మావతి, రత్నకుమారి పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ఆర్థిక అక్షరాస్యత ఎంతో అవసరం

అవగాహన పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొం దించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఆర్థిక అక్షరాస్యత అవగాహన కోసం రూపొందించిన మూడు రకాల పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ బ్యాంకింగ్‌రంగ సేవల్లో ఇటీవల కాలంలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయని, బ్యాంకు ఖాతాదారులు ప్రతిఒక్కరూ నగదు రహిత లావాదేవీలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకు లావాదేవీలపై ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో ఖాతాదారులకు, ప్రజలకు ఆయా బ్యాంకర్లు అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుత కాలంలో ఎక్కడ చూసినా ఎటిఎంలు, క్రెడిట్, డెబిట్ కార్డులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ ఇలా ఎన్నో అనూహ్యమైన సౌకర్యాలు ఇప్పుడు అందరికి అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రజలు ఎవరు మోసపోకుండా శ్రేయస్కరమైన ఆర్థిక లావాదేవీలు మాత్రమే ఎంచుకోవాలని సూచించారు. ఈనెల 13వ తేదీ నుండి వచ్చేనెల 17 వరకూ నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా ఆర్‌బిఐ థీమ్‌గా ఎంచుకున్న మంచి ఆర్థిక ప్రవర్తన-మీ రక్షకుడు అనే నినాదాన్ని ప్రజల్లో విస్తృతంగా అవగాహన పెంచాలన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ లావాదేవీల పద్ధతులతోపాటు సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు, బ్యాంకింగ్ ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా ఒటిపి, పాస్‌వర్డ్ పిన్, బ్యాంకుఖాతా వివరాలను, ఇతర వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని పోస్టర్ల ద్వారా చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి పి.అరుణ్ బాబు, డిఆర్ఒ ఎవిఎన్ఎస్.మూర్తి, యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ ఎం.గోపాలకృష్ణమూర్తి, స్టేట్ బ్యాంక్ రీజనల్ మేనేజరు టివిఎన్‌వి.రాజు, ఎస్‌బిఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శివానంద్, ఎల్‌డిఎం ఎస్ఎస్ఎ.వెంకటేశ్వరరావు, ఆర్‌డిఒ కె.పెంచల కిషోర్, జెడ్‌పి సిఇఒ కె.రవికుమార్, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం

ప్రజాశక్తి - చింతలపూడి


అప్పారావు శ్రీనివాసరావు

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేస్తామని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంవి.అప్పారావు, రాష్ట్ర కౌన్సిలర్ పురేటి శ్రీనివాసరావు అన్నారు. చింతలపూడి మండలానికి చెందిన అప్పారావు జిల్లా కార్యదర్శిగా, శ్రీనివాసరావు రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. సిపిఎస్ రద్దు చేయాలని, ఎన్నికల సమయంలో జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అప్పారావును, శ్రీనివాసరావును పలువురు అభినందించారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - ఏలూరు

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ, నిరుపేద యువత కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కిల్ కనెక్ట్ సిస్టంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, డిడియుజికెవై ఆధ్వర్యంలో స్కిల్ కాలేజ్ ప్రారంభించనున్నట్లు డిఆర్‌డిఎ పీడీ విజయరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్కిల్ కాలేజీలో సీనియర్ బ్యూటీ థెరపిస్ట్ ఆరు నెలల రెసిడెన్షియల్ కోర్సు, ఉచిత భోజనం, ఉచిత వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. డిటిఐసి (స్వతంత్రంగా ప్రభుత్వ ఐటిఐ పక్కనలో) శిక్షణ ప్రారంభించనున్నామని తెలిపారు. శిక్షణ అనంతరం వారి ప్రముఖ కంపెనీలైన ఆషాస్, నేచురల్స్, బబుల్స్ వంటి బ్యూటీ పార్లర్లలో ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. 18 ఏళ్ళ నుండి 30 ఏళ్ల లోపు వయసు కలిగి పదో తరగతి ఉత్తీర్ణత సాధించినవారు ఈ నెల 14, 15 తేదీల్లో స్థానిక టిటిడిసిలో ఎంపిక కార్యక్రమానికి హాజరు కావాలని విజయరాజు తెలిపారు. వివరాలకు 9392819393 సంప్రదించాలని తెలిపారు.

కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

ఘనంగా పీతల సుజాత పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధికి మాజీ మంత్రి పీతల సుజాత ఎంతో కృషి చేశారని ఎస్‌సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు పల్లి శ్రీను, టిడిపి ప్రగడవరం అధ్యక్షులు తాళ్లురి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలో మండలంలోని ప్రగడవరంలో మాజీ మంత్రి పీతల సుజాత పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల నాయకులు ధారా వీరేంద్ర, ఐటిడిపి నియోజకవర్గ కన్వీనర్ బోడా అవినాష్ ఆధ్వర్యంలో చింతలపూడి పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ అందించారు. అనంతరం ఎస్‌సి సెల్ అధ్యక్షులు పల్లి శ్రీనును సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నాగరాజు, బిసి నాయకులు చక్రపు మారేష్, ఎంపిటిసి మాజీ సభ్యులు వీర్రాజు, మహాలక్ష్మడు, మానేపల్లి రాజారావు పాల్గొన్నారు.


విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

686 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పిప్పర జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు 686 మందికి సోమవారం కంటి వెలుగో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర వైద్యులు ఐ.శ్రీనివాస్ మాట్లాడుతూ 43 మందికి కళ్లజోళ్లు పడతాయని చెప్పారు. డాక్టర్ కె.ప్రియాంక మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కంటి పరీక్ష చేయించుకుని దృష్టి లోపాలను సరిచేసుకోవాలని చెప్పారు. కళ్లజోళ్లు అవసరమైన విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం జి.బాలయ్య, గణపవరం సిహెచ్‌ఒ విల్సన్‌బాబు, ఆరోగ్య కార్యకర్తలు. ఎన్.యోహన్, ఎంఎల్‌హెచ్‌పి ఎస్‌కె దిలిప్, బి.హెప్సికా, ఎఎన్‌ఎం వాణిశ్రీ, ఆశాలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మార్చి 16 వరకు ఎన్నికల కోడ్ అమలు

ప్రజాశక్తి - టి.నరసాపురం

రాష్ట్రంలో ఎంఎల్‌సి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో భాగంగా మండలంలో ఎంపిడిఒ ఎన్.తిరుపతిస్వామి ఆధ్వర్యంలో ఆయా రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను పంచాయతీవారు సోమవారం తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఈ నెల 11వ తేదీ నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కోడ్ నిబంధనలను అన్ని గ్రామ పంచాయతీల్లో అమలు పరుస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఆయా పంచాయతీల కార్యదర్శులను ఆదేశించామన్నారు. ఆ క్రమంలో ఆయా పార్టీల, నాయకుల ఫ్లెక్సీల తొలగింపు చేపట్టామని, విగ్రహాలకు ముసుగులు వేయిస్తున్నామని చెప్పారు. ఎన్నికల కోడ్ నిబంధనలు గ్రామస్థాయిలో ప్రతి పంచాయతీలో పూర్తిస్థాయిలో అమలు చేయాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

టిడిపి సీనియర్ నేత వరప్రసాద్‌కు పరామర్శ

ప్రజాశక్తి - చాట్రాయి

జయపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, మాజీ వైస్ ఎంపిపి కొల్లి వరప్రసాద్‌రావు అనారోగ్యానికి గురయ్యారు. ఆయనను టిడిపి నూజివీడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ ఎంఎల్‌ఎ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు సోమవారం జయపురం గ్రామంలోని వరప్రసాదరావు నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం తుమ్మగూడెం గ్రామంలో సాయల సాంబశివరావును పరామర్శించారు. శనివారం రాత్రి సాంబశివరావు ఇల్లు దగ్ధమైంది. నిరాశ్రయులైన బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, పార్టీ గ్రామ అధ్యక్షులు మందలపు రాజా, చాగంటి వేణు, చాగంటి శ్రీనివాసరావు, చల్లగుల్ల నాగేశ్వరరావు, మొలుగుమాటి మహేష్, చల్లగుల్ల శ్రీనివాసరావు, ఎం.రవికుమార్, పరసా వెంకట శ్రీనివాసరావు, మందలపు సుబ్బారావు, రాయవరపు పుల్లారావు, మొరంపూడి రమేష్, కల్లేపల్లి రమేష్, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు టి.శివనాగరాజు, తేనేటి కిరణ్ పాల్గొన్నారు.

గ్రామకంఠం భూమిని పాఠశాలకు కేటాయించాలి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

దొరమామిడి పంచాయతీ శివారులోని గుల్లపూడిలో సుమారు 25 సెంట్లు గ్రామ కంఠం భూమిని పాఠశాలకు కేటాయించాలని గ్రామస్తులు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీకుమారికి అందించారు. ఈ భూమిని అదే గ్రామానికి చెందిన బంధం రామకృష్ణ అనే వ్యక్తి ఆక్రమించాడని, ఈ క్రమంలో ఎంపిపి పాఠశాల నిర్మాణానికి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పూణెం దుర్గారావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

శిథిలావస్థకు హోమియో వైద్యశాల

శ్లాబ్ నుంచి ఊడిపడుతున్న పెచ్చులు
వేధిస్తోన్న మందుల కొరత
ప్రహరీ లేకపోవడంతో ఆక్రమణకు గురవుతున్న ప్రాంగణం
అభివృద్ధి చేయాలని ప్రజల వేడుకోలు

ప్రజాశక్తి - చింతలపూడి

మండలంలోని ప్రగడవరంలో ఉన్న ప్రభుత్వ హోమియో వైద్యశాల శిథిలావస్థకు చేరుకుంది. పైస్లాబ్ నుంచి హుక్‌తో పాటు ఫ్యాన్ వైద్యాధికాద మీద పడిందంటే భవనం పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆసుపత్రి చుట్టూ ప్రహరీ కూడా లేదు. ఆసుపత్రికి వచ్చే రోగులు మందులు లేక నిరాశతో వెనుదిరుగుతున్నారు. వైద్యాధికారే తమ సొంత ఖర్చులతో రోగులకు మందులు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. మరోపక్క అసాంఘిక కార్యకాలాపాలకు నిలయంగా మారింది. చెత్తాచెదారాలు, మందు సీసాలు ఆసుపత్రి ప్రాంగణంలో దర్శనమిస్తున్నాయి. అంతేకాకుండా ప్రహరి లేకపోవటంతో ఆక్రమణకు గురవుతోంది.

శిథిలావస్థకు చేరిన హోమియో వైద్యశాల


పెచ్చులు ఊడుతున్న స్లాబు

మండలంలోని ప్రగడవరంలో 1999లో అప్పటి మంత్రి కోటగిరి విద్యాధరరావు ప్రభుత్వ హోమియో వైద్యశాలను ప్రారంభించారు. గతంలో రోగులకు అందుబాటులో హోమియో మందులు ఉండేవి. ప్రజలకు వైద్య సేవలు అందేవి. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఈ ఆసుపత్రికి తెలంగాణా రాష్ట్రం, కృష్ణా జిల్లా, జంగారెడ్డిగూడెం, లింగపాలెం, కామవరపుకోట నుంచి రోగులు వస్తుంటారు. రోజుకు 30 నుంచి 40 వరకు ఓపి వస్తుంది. ఆసుపత్రికి వచ్చే రోగులు మందులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

శిథిలావవస్థలో భవనం

ప్రభుత్వ హోమియో వైద్యశాల శిథిలావవస్థకు చేరడంతో ఇటీవల వైద్యాధికారి మాధవిలతపై ఫ్యాన్ స్లాబ్ నుంచి ఐరన్ హుక్‌తో సహ పడటంతో ఆమెకు గాయాలయ్యాయి. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక వైద్య సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోక ముందే అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆక్రమణకు గురవుతున్న స్థలం

హోమియో వైద్యశాల చుట్టూ ప్రహారం లేకోపోవడంతో ప్రాంగణం రోజురోజుకీ ఆక్రమణకు గురవుతుందని సిబ్బంది చెబుతున్నారు. చుట్టూ ప్రహరి లేకపోవడంతో అసాంఘిక కార్యాకలాపాలకు నిలయంగా మారింది. చుట్టూ చెత్త, తాగేసిన కొబ్బరి బొండాలు, మందు సీసాలు దర్శనం ఇస్తున్నాయి.

ఆసుపత్రిని అభివృద్ధి చేయాలి
చంద్రశేఖర్‌రెడ్డి, సిపిఎం మండల నాయకులు

ఎంతో మందికి వైద్య సేవలందించిన ప్రభుత్వ హోమియో ఆసుపత్రి నేడు రోగులకు మందులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉంది. అధికారులు పట్టించుకోని ఆసుపత్రిని అభివృద్ధి చేయాలి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం
వైద్యాధికారి

ప్రభుత్వ హోమియో వైద్యశాలలో మందుల కొరత ఉంది. చుట్టూ ప్రహరి లేకపోవటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఆసుపత్రిలో అన్ని వసతులు కల్పిస్తే ఒపి పెరుగుతుంది. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

కాజ్‌వేపై బ్రిడ్జి నిర్మించాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరు నుంచి శనివారపుపేట వెళ్లే మార్గంలో ఉన్న కాజ్‌వేపై బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పళ్లెం కిషోర్ డిమాండ్ చేశారు. స్థానిక పవర్‌పేట సిపిఎం నగర కార్యాలయంలో సిపిఎం సీనియర్ నాయకులు బి.సోమయ్య అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావేశంలో కిషోర్ మాట్లాడారు. ఏలూరు సిటీ నుంచి శనివారపుపేట వెళ్లే మార్గంలో తమ్మిలేరు లోతట్టుగా ఉంటుందన్నారు. ప్రతి ఏటా వర్షాకాలంలో తమ్మిలేరు పొంగి రోడ్డు మునిగి, ఇటు వైపు రాకపోకలు ఆగిపోతాయన్నారు. శనివారపుపేటతో పాటు, దుగ్గిరాల మీదుగా ముసునూరుకు ఆర్‌టిసి బస్సు ప్రయాణాలు కూడా సాగుతుంటాయన్నారు. దుగ్గిరాల డెంటల్ మెడికల్ కాలేజీకి ఇటు వైపే వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఇటువంటి ప్రాంతంలో ఉన్న కాజ్‌వేపై బ్రిడ్జి నిర్మాణం లేకపోవడం సిగ్గు చేటన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వాలు మారడం, ఈ కాజ్ వే బ్రిడ్జి నిర్మాణం చేపడతాం అంటూ ప్రజా ప్రతినిధులు హామీలు ఇవ్వటమే కానీ ఇప్పటివరకు కార్యరూపం దాల్చడం లేదని విమర్శించారు. మళ్లీ వర్షాకాలం వస్తే ప్రజలకు ఇబ్బందులు తప్పవన్నారు. కాబట్టి వర్షాకాలం రాకముందే ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని శనివారపుపేట కాజ్‌వే పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కిషోర్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ నగర నాయకులు వి.సాయిబాబు, బి.జగన్నాధరావు, కె.రామాంజనేయులు, జి.రవికిషోర్, వివివివిఎన్.ప్రసాద్, వైఎస్.కనకరావు పాల్గొన్నారు. శనివారపుపేట కాజ్‌వేపై బ్రిడ్జి నిర్మాణం కోరుతూ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద స్పందనలో సిపిఎం అర్జి పెట్టినట్లు కిషోర్ తెలిపారు.

చెరువు అక్రమ తవ్వకాలు ఆపాలని వినతి

ప్రజాశక్తి - ఏలూరు

ముదినేపల్లి మండలంలోని దేవపూడి గ్రామంలో అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలను ఆపాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఏలూరు ఆర్‌డిఒకు వినతిపత్రం అందించారు. అనంతరం స్థానిక పవర్‌పేటలోని అన్నే భవనంలో అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలపై జరిగిన సమావేశంలో కె.శ్రీనివాస్ మాట్లాడారు. ముదినేపల్లి మండలంలోని దేవపూడి గ్రామంలో 500 ఎకరాల వరకు వరి పండే సారవంతమైన భూములు ఉన్నాయని, ఆ భూములే ఆ గ్రామంలోని కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు జీవనాధారమన్నారు. గ్రామంలోని భూస్వాములు సారవంతమైన వ్యవసాయ భూములను ఆక్వా చెరువులుగా తవ్వేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అక్రమంగా తవ్విన ఆక్వా చెరువులను ధ్వంసం చేయాలని, ఇక నుంచి చెరువుల తవ్వకాలకు అనుమతులు ఇవ్వొద్దని కోరారు. గ్రామంలో ఉన్నతాధికారులు పర్యటించి వ్యవసాయ కార్మికులకు, కౌలు రైతులకు భరోసా ఇవ్వాలని కోరారు. ఆక్వా కాలుష్యం వల్ల పంటల పండే వరి భూములు చౌడు బారిపోతున్నాయని ఆందోళన చేశారు. ఉపాధి లేక వ్యవసాయ కార్మికులు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్వా చెరువు తవ్వకాలు ఆపకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఉల్లంకి నాంచారయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిహెచ్.మాధవరావు పాల్గొన్నారు.

రామలింగేశ్వరరావుకు న్యాయమూర్తులు, న్యాయవాదుల నివాళి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ఈ నెల 11వ తేదీన యువ న్యాయవాది పేర్ల రామలింగేశ్వరరావు విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వై.హరిబాబు, కె.విక్రమ్ అధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో సోమవారం సంతాప సభ నిర్వహించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొని రామలింగేశ్వరరావుకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది, భారత్ బార్ అసోసియేషన్ నాయకులు గోళ్ల ప్రసాద్‌రావు, సీనియర్ న్యాయవాదులు జెడి.గాంధీ, గోవాడ నీలంబరం, బసవరాజు రామకృష్ణ, మల్లవల్లి రమేష్, యువ న్యాయవాది సిహెచ్ తేజాచంద్, ఐలు రాష్ట్ర కమిటీ సభ్యురాలు నండూరి పద్మాంజలి మాట్లాడుతూ రామలింగేశ్వరరావు ప్రజాహిత కార్యక్రమాలు, వ్యక్తిగత సలక్షణాల గురించి వివరించారు. 15వ అదనపు జిల్లా జడ్జి నాగ శైలజ మాట్లాడుతూ రామలింగేశ్వరరావుకు రావాల్సిన సంక్షేమ నిధులు త్వరగా మంజూరు చేయించి ఆయన కుటుంబానికి అందించాలని న్యాయవాదులకు సూచించారు. ఈ సభలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు ప్రాంగణంలో ఉన్న అన్ని న్యాయస్థానాల న్యాయ మూర్తులు పాల్గొన్నారు. సభ అనంతరం సంతాప సూచికంగా రెండు గంటల పాటు తమ విధులు నిలిపివేశారు.

రామలింగేశ్వరరావు (ఫైల్)

స్వచ్ఛందంగా రోడ్డు గోతులు పూడ్చివేత

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

బుట్టాయగూడెం-జంగారెడ్డిగూడెంలో రోడ్డులోని భారీ గోతులను జైనవారిగూడెం సర్పంచి తాటి సీత, ఉప సర్పంచి దుర్గారావు, గ్రామస్తుల సహకారంతో గుంతలను సోమవారం పూడ్చారు. ఈ రహదారి పనులు గతంలో ప్రారంభించినప్పటికీ పూర్తి కాకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ కార్యక్రమంలో జైనవారిగూడెం, మర్లగుడెం ప్రజలు, వైసిపి నాయకులు ఎ.మురళీ పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

గొడ్డలితో దాడి

ప్రజాశక్తి - కుక్కునూరు

ఓ గిరిజనుడిపై గొడ్డలితో దాడి చేయడంతో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గుండుగూడెం గిరిజన గ్రామానికి చెందిన కారం. రాముడు చెట్టుకింద నిద్రిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని సోడే రాముడు గొడ్డలితో రాముడి తలపైన, నుదుటిపై దాడి చేశాడు. దీంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు కుక్కునూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉంటే ఇటీవల వీరి ఇద్దరి ఇళ్లూ కాలిపోయాయి. వీటిని కూడా మతిస్థిమితం లేని రాముడు తగలబెట్టాడని స్థానికులు చెబుతున్నారు.

తెలంగాణ మద్యం పట్టివేత

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలోని తాటియాకులగూడెం అంతర్‌రాష్ట్ర తనిఖీ కేంద్రం వద్ద సోమవారం ఎస్ఇబి సిఐ మణికంఠ రెడ్డి అధ్వర్యంలో చేపట్టిన వాహన తనిఖీల్లో తెలంగాణ రాష్ట్రం అశ్వారావుపేట నుంచి తాడేపల్లిగూడేనికి తరలిస్తున్న 24 బీర్ బాటిళ్లను పట్టుకున్నట్లు ఎస్ఇబి సిఐ మణికంఠ రెడ్డి తెలిపారు. మద్యం బాటిళ్లను, కారును సీజ్ చేసి మట్టా వీరబాబు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ తనిఖీల్లో ఎస్ఇబి సిబ్బంది ప్రవీణ్, శ్యామ్ పాల్గొన్నారు.

స్పిన్‌టెక్స్‌లో అగ్నిప్రమాదం

నూజివీడు: రావిచర్లలోని స్పిన్ టెక్స్ కంపెనీలో సోమవారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కిరణ్, జీవన్, సంపత్ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం నూజివీడు ప్రయివేటు అసుపత్రికి తరలించారు. బాధితులను సిపిఎం నాయకులు జి.రాజు, ఎన్ఆర్.హనుమాన్, ఎన్.నరసింహ, మరియదాసు, మురళీ పాల్గొన్నారు.

బాలోత్సవం విజయవంతానికి కృషి అభినందనీయం

ప్రజాశక్తి - ఏలూరు

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎంఎల్‌సి సాబ్జీ

హేలాపురి బాలోత్సవం మూడవ పిల్లల సంబరాలు విజయవంతానికి కృషిచేసిన, సహకరించిన వారికి బాలోత్సవ్ నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీరాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో సోమవారం సభ నిర్వహించారు. ఈ సభకు బాలోత్సవ ఆహ్వాన సంఘం అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ, డిపిఒ సివికె.మల్లికార్జునరావు, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, మాజీ ఎమ్మెల్సీ రాము సూర్యారావు, ఆహ్వాన సంఘం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు మాట్లాడారు. ఈ నెల 4, 5 తేదీల్లో సర్ సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ ఆవరణలో జరిగిన హేలాపురి బాలోత్సవం మూడవ పిల్లల సంబరాలు అత్యంత విజయవంతంగా సాగాయని, సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. బాలోత్సవం కార్యక్రమాలు పిల్లల్లో ఉన్న ప్రతిభ వెలికి తీసేందుకు ఎంతో దోహదం చేస్తున్నాయన్నారు. కళలు, సాహిత్యం పట్ల పిల్లల్లో ఉన్న శ్రద్ధాసక్తులు వ్యక్తమయ్యాయని చెప్పారు. అన్ని రంగాల్లో బాలలు రాణించేందుకు అందుకు తగిన విద్యా విధానం అవసరమన్నారు. సభ అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు, నిర్వహణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థులు కోలాటం, జానపద నృత్యాలు, లఘునాటికలు, పాటలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఆర్ సెక్రటరీ ఎంబిఎస్‌వి.ప్రసాద్, ఎంఇఒలు ఎస్.నరసింహమూర్తి, సిహెచ్.బుద్ధవ్యాస్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ సాంబశివరావు బాలోత్సవం ఆహ్వాన సంఘ నాయకులు విజిఎంవిఆర్.కృష్ణారావు, మారుబోయిన కోటేశ్వరరావు, మునగాల మురళీకృష్ణ, జె.సత్యనారాయణరాజు, పి.కస్తూరిబాయి, ఎబి.త్రిపుర సుందరి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

'పిఎసిఎస్‌లలో అక్రమాలకు తావులేదు'

ప్రజాశక్తి కథనానికి వివరణ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

పిఎసిఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార క్రెడిట్ సొసైటీ)లలో అక్రమవసూలు జరగలేదని ఆ సంఘాల కార్యదర్శుల అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ తెలిపారు. ప్రజాశక్తిలో ప్రచురితమైన సహకార సంఘాల్లో అక్రమాలు కథనంపై అసోసియేషన్ సభ్యులు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సహకార సంఘ కార్యదర్శులు హెచ్ఆర్ పాలసీ రిజిస్టర్ వెరిఫికేషన్‌లో ఎవరికి ఎలాంటి నగదు చెల్లించలేదని తెలిపారు. తమను ఉన్నతాధికారులు ఎవరూ రిజిస్టర్ వెరిఫికేషన్‌కు లంచం అడగలేదని తెలిపారు. ఈ వివరణ ఇచ్చిన వారిలో సహకార సంఘ కార్యదర్శులు కెల్లి, రత్నాజీరావు, సర్వేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

శ్రీభాను ఆధ్వర్యాన ఉచిత దంత వైద్యశిబిరం

ప్రజాశక్తి - నూజివీడు

మండలంలోని గొల్లపల్లిలో శ్రీభాను దంత వైద్యశాల రూట్ కెనాల్ ట్రీట్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవిశెట్టి దినేష్‌బాబు వైద్యసేవలందించారు.

MUNICIPAL CORPORATION, ELURU

e-PROCUREMENT TENDER NOTICE No. 183-186/GGMP-Grant & General Funds/2022-23, Dated: 13-02-2023

The Commissioner, Municipal Corporation, Eluru, invites tenders from interested, eligible bidders for **"Providing Borewell, Providing of (20W) LED Street Lights, Brackets and Clamp Sets, Repairs of Municipal Shopping Complex and Repairing of JCB & Compactor at Vehicle Depo. in Municipal Corporation, Eluru"** Total No of works is 4 with an amount of **Rs.19.26 Lakhs.**

Tender schedules are available on e-procurement market place from 15-02-2023. Last date of receipt of tenders is 22-02-2023. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner Municipal Corporation, Eluru, Eluru District (Phone / Fax : 08812 - 245990)

Sd/- **COMMISSIONER,** Municipal Corporation, Eluru

నేడు జీలుగుమిల్లి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 14వ తేదీ మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపిపి కొర్స పొసమ్మ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ కెఎం.మంగతాయారు తెలిపారు. ఈ సమావేశానికి వివిధ పార్టీలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, నాయకులు అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని తెలిపారు.

In The Court Of The 1st Additional Junior Civil Judge : Tanuku
O.S.No. 89/2021

Between:
Karri Prabhakara Reddy ...*Plaintiff*
Vs
Pithani Anantha Nagaraju ...*Defendant*

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాది: పితాని అనంత నాగరాజు, తండ్రి: రంగారావు, హిందువు, పురుషుడు, 40 సం॥లు, ఉద్యోగం డో.నెం. 5-172, గుబ్బల కేశవరావు గారి వీధి, Opp. Y-Not షాపింగ్ మాల్, పాలంగి గ్రామం, ఉండ్రాజవరం మండలం.

పై నెంబరు దావా గ్రంధములో మరియు ఐ.ఎ.నెం. 111/2021లో ప్రతివాదులైన మీకు ఎన్నిపర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.21-02-2023వ తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు **హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసు కొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పై పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

ఎ.రవి కుమార్
అడ్వకేట్, తణుకు.

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, భీమవరం, ప॥గో॥జిల్లా
F.D.I.A. No. 2/2018 in
O.S. No. 74/2016

పిటీషనర్లు/ వాదులు:
1. పోసెపల్లి భారతి
2. మద్ది శకుంతల

అండ్

రెస్పాండెంట్లు/ ప్రతివాదులు:
1. పొదిలాపు సూర్యనారాయణ
2. పొదిలాపు జవహర్‌లాల్
3. బొర్రా రామకృష్ణ

ప్రత్యామ్నాయ నోటీసు

To:
3వ రెస్పాండెంట్: 1. బొర్రా రామకృష్ణ, S/o. మంగయ్య, వయస్సు 61 సం॥లు, హిందూ, మగ, వ్యవసాయం, నివాసం: మడుగు పోలవరం, వీరవాసరం మండలం, ప॥గో॥జిల్లా.

పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటీషన్‌లో 3వ రెస్పాండెంట్ అయిన మీకు అనేక పర్యాయములు కోర్టు వారు నోటీసులు పంపినప్పటికినీ అవి మీరు అందుకొనని కారణముగా ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబర్ పిటీషన్‌లో మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు **ది. 01-3-2023వ తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజున మీరు పై కోర్టు వారి ఎదుట **ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీయొక్క అభ్యంతరములు తెలియజేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరుపబడును.

ఇట్లు
కట్టా ప్రసాద్, సెల్: 9346285989
వేదాల నాగరాజు, సెల్:9849344698
భీమవరం, పిటీషనర్ల తరపున న్యాయవాదులు
14-02-2023. భీమవరం

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, భీమవరం, ప॥గో॥జిల్లా
I.A. No. 330/2022
F.D.I.A. No. 2/2018 in
O.S. No. 74/2016

పిటీషనర్లు/ వాదులు:
1. పోసెపల్లి భారతి
2. మద్ది శకుంతల

అండ్

రెస్పాండెంట్లు/ ప్రతివాదులు:
1. పొదిలాపు సూర్యనారాయణ
2. పొదిలాపు జవహర్‌లాల్
3. బొర్రా రామకృష్ణ

ప్రత్యామ్నాయ నోటీసు

To: 3వ రెస్పాండెంట్: 1. బొర్రా రామకృష్ణ, S/o. మంగయ్య, వయస్సు 61 సం॥లు, హిందూ, మగ, వ్యవసాయం, నివాసం: మడుగు పోలవరం, వీరవాసరం మండలం, ప॥గో॥జిల్లా.

పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటీషన్‌లో అడ్వకేట్ కమిషనర్ అపాయింట్‌మెంట్‌ను కోరుతూ వేసిన పిటీషన్ నందు 3వ రెస్పాండెంట్ అయిన మీకు అనేక పర్యాయములు కోర్టు వారు నోటీసులు పంపినప్పటికినీ అవి మీరు అందుకొనని కారణముగా ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై నంబర్ పిటీషన్‌లో మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు **ది. 01-3-2023వ తేదీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజున మీరు పై కోర్టు వారి ఎదుట **ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ ప్లీడర్ గారి ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలియజేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంధములు జరుపబడును.

ఇట్లు
కట్టా ప్రసాద్, సెల్: 9346285989
వేదాల నాగరాజు, సెల్:9849344698
భీమవరం, పిటీషనర్ల తరపున న్యాయవాదులు
14-02-2023. భీమవరం

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి.నెం. ABC-CS006/2015

H.O. : ABCCS Endowments Commissionerate Campus, Gollapudi, Vijayawada-521225. Phone: 0866-6650307
B.O. : ABCCS , D.No.23B-5-96/1, Edara Vari Street R.R.Peta, ELURU-534 002, Ph: 08812-249787

ఈ ప్రకటనలోని వారి తాలూకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిపై సొసైటీ నందు తనఖా పెట్టి సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు తనఖా పై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖితపూర్వకంగా అభ్యంతరములను రిజిస్టరు పోస్టు విత్ ఎకనాలెడ్జ్‌మెంటు ద్వారా బ్యాంకుకు తెలియపర్చవలసినదిగా కోరుతున్నాము.

వ.సం.	పేరు	స్థిరాస్తి వివరం
1	Mrs. Kovvuri Srilakshmi, GL No. 60298, W/o. Sri Kovvuri Venkata Subba Rao, Cell: 9177511818 / 9399988286	The Property which is an extent of **238.05** Sq.Yds in three items (i.e., item no.1: **84.70** Sq. Yards, item no.2: **80.3/4** Sq. Yards & item no.3: **72.6** Sq. Yards) of house site along with RCC roofed Ground and First Floor & Vacant site building there in R.S.No. 582, Old Door No. 12-197, New Door No. 16-57, Near Kalidindi Railway Gate, Kaikaluru (V & GP), Eastwhile Krishna District, Present Eluru District, A.P-521333.

Eluru,
13-02-2023.

HRL SRINIVAS GORTHI,
Branch Manager. Cell No. 9502709946 / 9281029465